:: "శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి సంకీర్తన – 16.07.2022 ::

:: గానం :- శ్రీ జి. మధు సూదన రావు బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి : వినుఁడిదె రఘుపతి విజయములు । పనుపడి రాక్షస బాధ లుడిగెను ॥
వినుఁడిదె రఘుపతి విజయములు । పనుపడి రాక్షస బాధ లుడిగెను ॥
॥ వినుఁడిదె ॥

**02.** చరణం : కులగిరు లదరెను కుంభిని వడఁకెను । ఇల రాముఁడు రథమెక్కినను ।
కలఁగె వారిధులు కంపించె జగములు । బలు విలునమ్ములు వట్టినను ॥
॥ వినుఁడిదె ॥

**03.** చరణం : పిడుగులు దొరిగెను పెనుగాలి విసరె । తొడిఁబడి బాణము దొడిగినను ।
ముడివడె దిక్కులు మొగ్గె దిగ్గజములు । యెడపక రావణు నేసినను ॥
॥ వినుఁడిదె ॥

**04.** చరణం : చుక్కలు డుల్లెను స్రుక్కె భూతములు । తొక్కి యసుర తల దుంచినను ।
గక్కన శ్రీ వేంకటగిరి నిలువఁగ । అక్కజమగు శుభ మందరి కొదవె ॥
॥ వినుఁడిదె ॥

\- - -


:: "శ్రీమద్రామాయణం – **బాలకాండ** – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి సంకీర్తన – 16.07.2022 ::

:: గానం :- శ్రీ జి. మధు సూదన రావు బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ::

**01.** పల్లవి : వినుఁడిదె రఘుపతి విజయములు । పనుపడి రాక్షస బాధ లుడిగెను ॥
వినుఁడిదె రఘుపతి విజయములు । పనుపడి రాక్షస బాధ లుడిగెను ॥
॥ వినుఁడిదె ॥

**02.** చరణం : కులగిరు లదరెను కుంభిని వడఁకెను । ఇల రాముఁడు రథమెక్కినను ।
కలఁగె వారిధులు కంపించె జగములు । బలు విలునమ్ములు వట్టినను ॥
॥ వినుఁడిదె ॥

**03.** చరణం : పిడుగులు దొరిగెను పెనుగాలి విసరె । తొడిఁబడి బాణము దొడిగినను ।
ముడివడె దిక్కులు మొగ్గె దిగ్గజములు । యెడపక రావణు నేసినను ॥
॥ వినుఁడిదె ॥

**04.** చరణం : చుక్కలు డుల్లెను స్రుక్కె భూతములు । తొక్కి యసుర తల దుంచినను ।
గక్కన శ్రీ వేంకటగిరి నిలువఁగ । అక్కజమగు శుభ మందరి కొదవె ॥
॥ వినుఁడిదె ॥

\- - -